COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : ఫిబ్రవరి 24, 2016
విజయవాడ

# కాంట్రాక్ట్ లెక్చరర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి.

ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల్లో 2000 సంవత్సరమునుండి కాంట్రాక్టు లెక్చరర్లుగా పని చేస్తున్న 4,534 మందిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను.

జీ.వో.నెం.142, 143ల ద్వారా 2000 సంవత్సరముతో ఉమ్మడి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను కాంట్రాక్టు లెక్చరర్లతో భర్తీ చేశారు. కాంట్రాక్టు లెక్చరర్స్ నియామకం వల్ల ప్రభుత్వ కాలేజీలు మెరుగైన ఫలితాలు సాధించాయి. వీరిని రెగ్యులరైజ్ చేస్తామని అనేక సందర్భాల్లో హామీలు ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో కాంట్రాక్టు లెక్చరర్లని రెగ్యులరైజ్ చేశారు. పొరుగునున్న తెలంగాణా రాష్ట్రంలో కాంట్రాక్టు లెక్చరరర్లను రెగ్యులరైజ్ చేయడానికి క్యాబినెట్ ఆమోదించి విధివిధానాలు రూపొందిస్తుంది. కాని మన రాష్ట్రంలో వారి సమస్యలను పట్టించుకోవడంలేదు. రెగ్యులరైజ్ చేయడానికి క్యాబినెట్ సబ్‌కమిటీని నియమించి 15 నెలలయినా ఇప్పటి వరకు కాంట్రాక్టు లెక్చరర్స్ సమావేశం జరిపి విధివిధానాలు రూపొందించలేదు. 15 సంవత్సరాలుగా అరకొర జీతాలతో వృత్తిలో కొనసాగుతున్న వీరిని రెగ్యులర్ చేయకపోవడం అన్యాయం.

అందువల్ల తక్షణం కాంట్రాక్టు లెక్చరర్స్ అందరినీ రెగ్యులరైజ్ చేయాలని, 10వ పి.ఆర్.సి. సూచించిన విధంగా కాంట్రాక్టు లెక్చరర్లకు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. తక్షణం ప్రభుత్వం వారితో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి